ఎస్‌జీటీయూ జిల్లా కార్యవర్గం

ఆసిఫాబాద్, అక్టోబరు 1: ఎస్‌జీటీయూ(సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్) జిల్లా కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, వెంకటేశం మంగళవారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా లకావత్ శంకర్, ప్రధాన కార్యదర్శిగా చునార్కర్ చైతన్య కుమార్, గౌరవ అధ్యక్షుడిగా శ్రావణ్, సలహాదారులుగా మర్సుకోల తిరుపతి ఎన్నికయ్యారు. అసోసి యేట్ అధ్యక్షుడిగా నిరంజన్, అర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శంకర్, నాగోరావు, మహేందర్, కార్యదర్శులుగా సచిన్, సంజీవ్, శివాజీ, మహిళా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి, ప్రచార కార్యదర్శిగా శివను ఎన్నుకున్నారు

మహిళలు హింసకు గురైతే పోలీసులను సంప్రదించాలి


మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, అక్టోబరు 1: మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురైనట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ కోసం షీ టీం, యాంటీ ఉమెన్‌ట్రాఫింగ్ టీం, భరోసా సెంటర్లు పని చేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయ పడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితుడిపై చర్యలు తీసుకుం టామని చెప్పారు. కళాశాల, పాఠశాల విద్యార్థినులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఫోక్సో, షీ టీం,యాంటి ఉమెన్ ట్రాఫికింగ్‌లపై షీ టీం, భరోసా టీంలు, పోలీసు స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. . జిల్లా వ్యాప్తంగా రెండు షీ టీంలు పని చేస్తున్నాయని చెప్పారు. ఇబ్బందులు ఎదురైతే ఆసిఫాబాద్ డివిజన్ (8712670564), కాగజ్‌నగర్ డివిజన్(8712670565) లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. బాధితులు ఎవరైనా షీ టీం, భరోసా సెంటర్‌లను సంప్రదించినట్లయితే వారు మీ ఇంటికి వచ్చి తగిన న్యాయం, వైద్య, ఇతర సేవలు అందిస్తారని తెలిపారు.

ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి


మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

ఆసిఫాబాద్, అక్టోబరు 1: ఉపాధ్యాయుల నియామకం కోసం డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని డీఈవో యాదయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఈవోలు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం కోసం ధ్రువపత్రాల పరిశీలన కోసం జిల్లాలో అనుభవజ్ఞులైన ఎంఈవోలు, హెచ్‌ఎంలను ఏర్పాటు చేశామని చెప్పారు. అభ్యర్థులు ఒరిజనల్‌తో పాటు రెండు సెట్ల జిరాక్సు అటెస్టెడ్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఎక్కువ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు తాము వద్దనుకున్న పోస్టుకు సంబంధించిన డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. విద్యశాఖ ద్వారా మెసెజ్ లేదా మెయిల్ ద్వారా సందేశాలు వస్తాయని చెప్పారు. ఆ సందేశాలకు సంబంధించిన ప్రింటెంట్ కాపీని కూడా తీసుకురావాలని సూచించారు. ధ్రువపత్రాల పరిశీలనలో పొరపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్‌బాబు, జిల్లా సైన్స్ అధికారి మధుకర్, ఎంఈవోలు, హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జన్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం డీఈవో యాదయ్య ప్రశంసాపత్రాలు, మెమోంటోలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉదయ్ బాబు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కరువు

- కాంట్రాక్టు ప్రాతిపదికన కొనసాగుతున్న రెండో ఏఎన్ఎంలు
- దశాబ్దాలుగా వెట్టి చాకిరి
- రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు
- వేతనాల్లోనూ తేడాతో అవస్థలు
- ప్రభుత్వం కనికరించాలని వినతి


ఆందోళన చేస్తున్న రెండో ఏఎన్ఎంలు (ఫైల్)

వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కరువైంది. రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు ప్రతిపాదికన పని చేస్తున్నా తమను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయడం లేదని ఆవేదన చెందుతున్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా వేతనాల్లోనూ తేడా ఉందని, నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 1: వైద్య ఆరోగ్య శాఖలో రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్న రెండో ఏఎన్ఎంల పరిస్థితి అధ్వానంగా మారింది. చాలీచాలని వేతనాలతో జీవితాన్ని నెట్టుకొస్తూ ఉద్యోగ భద్రత కోసం ఎదురు చూస్తున్నారు. దశల వారీగా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాల్సి ఉండగా పట్టించుకునే వారు లేకపోవడంతో పని ఒత్తిడితో వెట్టిచాకిరి చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఆరోగ్య ఉపకేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో రెండో ఏఎన్ఎంలను కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించారు. 2001, 2007, 2009లో వీరిని నియమించారు. 2001లో నియామకమైన కొందరిని రెగ్యులర్ చేశారు. మిగతా వారిని దశల వారీగా రెగ్యులర్ చేస్తామన్న ప్రభుత్వం అప్పటి నుంచి పట్టించుకోవడం లేదు. జిల్లా, రాష్ట్రస్థాయిలో నిరసనలు తెలుపు తున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదు.

అసెంబ్లీ ఎన్నికల ముందు..

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు నెల రోజుల పాటు ఉద్యోగ భద్రత కోసం సమ్మె చేశారు. ప్రభుత్వం సమ్మె కాలానికి వేతనం సైతం చెల్లించలేదు. ఎన్నికల ముందు ప్రతిపక్ష పార్టీల నేతలు రెగ్యులర్ చేస్తామని ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రస్తుతం జిల్లాలో 110 మంది రెండో ఏఎన్ఎంలు రెగ్యులర్ ఏఎన్ఎంలతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నాలుగు గ్రామాలు ఉంటే రెండు గ్రామాలు రెగ్యులర్ మరో రెండు గ్రామాల బాధ్యతలను కాంట్రాక్టు ఏఎన్ఎంలకు కేటాయించారు. వీరి మధ్య వేతన వ్యత్యాసం మాత్రం చాలా ఉంది. నెలకు అందిస్తున్న రూ. 27వేలు వేతనం సరి పోవడంలేదని, ఏరియర్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ఏఎన్ఎంను రెండు, మూడు గ్రామాలలో వైద్య సేవలు అందించడానికి కేటాయించారు. కానీ రెగ్యులర్ ఏఎన్ఎంలకు రవాణా కోసం ఎఫ్‌టీఏ బిల్లులు చెల్లించి కాంట్రాక్టు ఏఎన్ఎంలకు చెల్లించడం లేదు. జిల్లాలో వ్యాక్సినేషన్ డబ్బాలు తరలించడానికి వ్యాక్సిన్ క్యారియర్ డబ్బులు సైతం ఇవ్వడంలేదని ఆరోపణలు ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖకు ఆన్‌లైన్‌లో వివరాలు పంపించడా నికి, స్టేషనరికి సైతం బిల్లులు చెల్లించడంలేదని సొంత డబ్బులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందించ డానికి సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల తరబడి వైద్య సేవ లు అందించిన చాలా మందికి వయసు పైబడుతుందని, ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని రెండో ఏఎన్ఎంలు కోరుతున్నారు.

సర్వీసును బట్టి రెగ్యులర్ చేయాలి..

వసంత, రెండో ఏఎన్ఎం, ఆసిఫాబాద్



సర్వీసును బట్టి రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి. 20 ఏళ్లుగా నోటిఫికేషన్ లేదు. ప్రభుత్వం ఇటీవల కాలంలో నోటిఫికేషన్ జారీ చేస్తామని చెబుతోంది. దీంతో మేము సర్వీసును కోల్పోయే ప్రమాదం ఉంది. సర్వీసును పరిగణలోకి తీసుకుంటూనే ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఆందోళన చేసినా ఫలితం లేదు..

సంతోషి, రెండో ఏఎన్ఎం, తిర్యాణి



ఉద్యోగ భద్రత కోసం ఆందోళన చేసినా ఫలితంలేదు. రెగ్యులర్ ఏఎ న్ఎంలతో సమానంగా మాకు రెండు, మూడు గ్రామాలు అదనంగా ఇచ్చి పని ఒత్తిడి పెంచుతున్నారు. కానీ వేతనాలు మాత్రం సమానంగా చెల్లించడంలేదు. సొంత ఖర్చులతో పక్క గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందించడానికి ఇబ్బందులు పడుతున్నాం.

వృద్ధులను గౌరవించాలి


వృద్ధులను సన్మానిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, అక్టోబరు 1: వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని చెప్పారు. వారి కుటంబ సంక్షేమం కోసం పటిష్టమైన చట్టలు తీసుకు వచ్చారని అన్నారు. వారి సంక్షేమం, పోషణ పట్ల నిర్లక్ష్యం వహించిన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.. వృద్ధులు తమ సమస్యలపై నేరుగా తనను కలవవచ్చని తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలో వృద్ధాశ్రమం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, జిల్లా సంక్షేమ శాఖాధికారి భాస్కర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బుచ్చమ్మ, కార్యదర్శి లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, సఖి కేంద్రం సిబ్బంది, సాధికారత కేంద్రం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

సిర్పూర్(టి), అక్టోబరు 1: మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశా మని ఆలయ అర్చకుడు సత్యనారాయణ శర్మ తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు స్వామి వారిని రోజుకో వాహనంపై ఊరేగింపు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ నెల 3న పల్లకీ సేవ, 4న కల్పవృక్ష వాహనం, 5న హంస వాహనం, 6న అశ్వ వాహనం, 7న శేషవాహనం, 8న హన్మంత వాహనం, 9న గజ వాహనం, 10న సింహావాహనం, 11న గరుడ వాహనంపై ఊరేగింపు ఉంటుందని తెలిపారు. చివరి రోజున 12న విజయదశమిని పురస్కరించుకుని రథోత్సవం, స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు.

పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం


ఆనంద్‌రావు దంపతులను సన్మానిస్తున్న హెచ్‌ఎంలు

సిర్పూర్(యూ), అక్టోబరు 1: మండలంలోని ప్రెసిడెంట్‌గూడ గిరిజన సంక్షేమ శాఖ ప్రాథ మిక పాఠశాలలో ఎస్జీటీగా పని చేస్తున్న ఆత్రం ఆనంద్‌రావు పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం మహగాం స్కూల్ కాంప్లెక్సులో ఆనంద్‌రావు-సురేఖ దంపతులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, మహగాం, జైనూరు స్కూల్ కాంప్లెక్సు హెచ్‌ఎంలు రంభబాయి, పార్వతి, ఉట్నూర్ ఆశ్రమ పాఠశాల పీజీ హెచ్‌ఎం మానిక్ రావు, రిటైర్డ్ ఏటీడీవో మోతిరాం, ఆదిలాబాద్ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజరు ఆత్రం సునీల్ కుమార్, ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు రత్నమాల, ఎస్సీఆర్పీలు గాగ్రు, బుచ్చిరాం, జంగు తదితరులు పాల్గొన్నారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఆసిఫాబాద్, అక్టోబరు 1: యువత అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని డీఆర్డీవో దత్తరాం అన్నారు. జిల్లా కేంద్రంలోని టాస్క్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాబ్‌మేళాకు హాజరైన పలువురికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడీ రామకృష్ణ, డీపీఎం అన్నాజీ, టాస్క్ మేనేజర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి

దహెగాం, అక్టోబరు 1: రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త తిరుపతి అన్నారు. రైతు వేదికలో మంగళవారం జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రపటాలను పరిశీలించారు. రసాయన ఎరువులతో భూసారం దెబ్బతింటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, ఏఈవోలు దీపక్, వంశీ, సుష్మిత, లావణ్య, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

మందమర్రిటౌన్, అక్టోబరు 1: ఏరియాకు నిర్ధేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి అధికారులు, కార్మికులు పాటుపడాలి ఏరియా జీఎం దేవేందర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో ఉపరితల గనుల్లో నష్టం వాటిల్లిందని, ఓసీపీల్లో ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలన్నారు. ఏరియాలోని కాసిపేట 1, 2, శాంతిఖని, కేకే 5 గనుల్లో రోజువారీగా నిర్ధేశించిన లక్ష్యాలతో పాటు అదనపు ఉత్పత్తి సాధించాలన్నారు. రక్షణ సూత్రాలను పాటిస్తూ అధికారులు, కార్మికులు విదులు నిర్వహించాలన్నారు. సంస్థ అభివృద్ధి కోసం అందరు అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఏరియాను లాభాల బాటలోకి తెచ్చేందుకు సమయంతో సంబంధం లేకుండా పనిచేయాలన్నారు. కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందన్నారు.

కాంగ్రెస్‌తోనే సింగరేణికి భరోసా

శ్రీరాంపూర్, అక్టోబరు 1: కాంగ్రెస్‌తోనే సింగరేణి సంస్థకు భరోసా లభిస్తుందని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు అన్నారు. ఆర్‌కే 7 గనిపై మంగ ళవారం బాయిబాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటించిందని, కానీ బీఆర్ఎస్ పార్టీ, టీబీజీకేఎస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి, ధర్నాలు చేస్తూ కార్మికులను మోసగించినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంగా, టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు 29 వేల కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థల నుంచి రాకుండా అడ్డుకున్నాయని ఆరోపించారు. సంస్థలో రాజకీయ జోక్యం చేసుకుంటూ తీవ్ర నష్టం చేశారని చెప్పారు. ఇప్పుడు కార్మికుల పక్షాన మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కార్మికులు వారి మాటలు నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యుడు సీహెచ్. భీంరావు, కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేన శ్యామ్, ఉప ప్రధాన కార్యదర్శులు గరిగె స్వామి, ల్యాగల శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి తిరుపతి రాజు, నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, అశోక్, మహేందర్ రెడ్డి, వెంకటి, పిట్ కార్యదర్శి శ్రీకాంత్, తది తరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో 61 శాతం బొగ్గు ఉత్పత్తి


సమావేశంలో మాట్లాడుతున్న జీఎం బి సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, అక్టోబరు 1: శ్రీరాంపూర్ ఏరియాలో సెప్టెంబర్ మాసంలో 4లక్షల 52 వేల 500 టన్నులకు గాను 2 లక్షల 77 వేల 661 టన్నులు వెలికితీసి 61 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. జీఎం కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఇందారం ఓసీపీలో ఉత్పత్తి తక్కువగా వస్తోందన్నారు. వర్ష ప్రభావంతో శ్రీరాంపూర్ ఓసీపీలోనూ ఉత్పత్తి తగ్గిపోయిందన్నారు. ఈ పరిస్థితి సింగరేణి వ్యాప్తంగా ఉన్నట్లు చెప్పారు. రెండు ఓసీపీల్లో 45.65 క్యూబిక్ మీటర్ల మట్టి తొలగిం చాల్సి ఉంగా, 23.75 క్యూబిక్ మీటర్ల మట్టి తొలగించినట్లు చెప్పారు. ఉత్పత్తి అయిన బొగ్గును రైలు మార్గం ద్వారా 3లక్షల 17 వేల 567 టన్నులు, రోడ్డు మార్గంలో 25వేల 823 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు చెప్పారు. అలాగే ఏరియాలో ఉన్న గనులకు మరో 20 ఏళ్ల జీవితకాలం ఉందని, కార్మికులు సైతం ఇక్కడే పనిచేసుకోవచ్చని ఆయన అన్నారు. చెన్నూరులో ఓసీపీ ఏర్పాటు చేస్తే 240 మిలియన్ టన్నుల వరకు బొగ్గు తీసుకోవచ్చన్నారు. కార్మిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్మిక కుటుంబాల మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, డీజీఎం(ఐఈడీ) చిరంజీవులు, ఇన్‌చార్జి డీజీఎం (పర్సనల్) రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 33 వేల కోట్ల బకాయిలు రాబట్టండి


సమావేశంలో మాట్లాడుతున్న బాజీసైదా

శ్రీరాంపూర్, అక్టోబరు 1: ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 33 వేల కోట్ల బకాయిలు రాబట్టాలని ఏఐటీయూసీ నాయకులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆర్‌కే న్యూటెక్ గనిపై నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కోలకు బొగ్గు సరఫరా చేసినవి 12 వేల కోట్ల రూపాయలు, విద్యుత్ అందించినందుకు 17 వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వంలో, ఈ ప్రభుత్వంలో నాలుగు కోట్ల రూపాయలు చెల్లించక పోవడంతో సింగరేణి అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. తాము గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుంచి అవినీతికి తావులేకుండా పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరుగుతున్నా యని తెలిపారు. తమ యూనియన్‌కు కార్మికుల్లో ఉన్న ఆదరణను సూచి ఓర్వలేక తమ మనుగడ కోసం విమర్శలు గుప్పిస్తున్నాయని ఆరోపించారు. అలాంటి వాటిని కార్మికులు నమ్మవద్దని వారు కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఏరియా కార్య దర్శి సంపత్, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు గజ్జి రమేష్, చంద్రశేఖర్, సిద్ధం అజయ్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్లను వినియోగంలోకి తీసుకురావాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 1: కార్మికుల కోసం సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను వినియోగంలోకి తీసుకురావాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.. నస్పూర్ కాలనీ, షెర్కే సెంటర్‌లో ఏర్పాటు చేసిన రెండు ప్లాంట్లలో ఒకటి నెల రోజులుగా పనిచేయడం లేదని, మరొకటి తరచూ బంద్ చేస్తున్నారని తెలిపారు. వినియోగంలోకి తీసుకువచ్చి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

కార్మికుల వివరాలు అందజేయాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 1: సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇస్తామని ప్రక టించిన నేపథ్యంలో వివరాలు త్వరగా అందజేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి మధు మంగళారం ఒక ప్రకటనలో కోరారు. 5 వేల రూపాయల లాభాల వాటా ఇవ్వడానికి సింగరేణి వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు కార్మికుల వివరాలను ఈ నెల 28వ తేదీలోగా పంపించాలని యాజమాన్యం ఆదేశించిందన్నారు. కానీ గడువు ముగిసినా కొంత మంది అధికారులు ఇంకా వివంరాలు పంపలేదని తెలిసిందని, నిర్లక్ష్యాన్ని వీడి ఇప్పటికైనా వివరాలు పంపాలని వారు విజ్ఞప్తి చేశారు.

కార్మికుల సమస్యలపై ప్రశ్నిస్తాం


మందమర్రిటౌన్, అక్టోబరు 1: కార్మికుల సమస్యలపై ప్రశ్నించే గొంతుగా హెచ్‌ఎంఎస్ ఉంటుందని యూనియన్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు జె. శ్రీనివాస్ తెలిపారు. యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కోలిండియాలో దీపావళి బోనస్ రూ. 93 వేలు సాధించడంలో హెచ్‌ఎంఎస్ కీలక పాత్ర పోషించిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాదన కోసం హెచ్‌ఎంఎస్ ముందుండి పోరాటాలు చేస్తుందని తెలిపారు. తమ యూనియన్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ చేతుల మీదుగా త్వరలోనే సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు సంతోష్, అశోక్ కుమార్, రామస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


కేకే 5 గనిపై మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

మందమర్రిటౌన్, అక్టోబరు 1: సింగరేణి లో కార్మికులకు ఇచ్చిన హామీలను గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నెరవేర్చాలని సీఐటీయూ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండె శ్రీనివా స్ తెలిపారు. మంగళవారం ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను రెండేళ్లలో అమలు చేయాలని దీనిపై గుర్తింపు సంఘంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. కార్మికులకు ఉత్పత్తికి సంబంధించి నాణ్యమైన పరికరాలు అందించాల్సిన బాధ్యత యాజమా న్యం పై ఉందన్నారు. ఇటీవల పీఎల్ఆర్ బోనస్ రూ. 93 వేలు సాధించడంతో తమ యూనియన్ కీలక పాత్ర పోషించిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల కోసం సీఐటీయూ పోరాటాలు చేస్తుందన్నారు. సమావేశంలో వెంకటస్వామి, అల్లి రాజేందర్, వెంకటేష్, వంశీ, నవీన్, రాంబాబు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,2.55,3.20,3.50,4.10,6.15,6.20,6.25,6.45,7.10,9.40,10.15,10.25,10.35
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 8.00,8.20,8.40,8.55,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,8.10,8.30,8.35,8.50,9.35,9.50,11.25,11.45,12.05,12.25,3.00,3.20,3.40,4.00,6.35,6.55,7.15,7.35,10.10,10.30,10.50,11.00,11.10 4DX: 9.00,12.20,3.40,7.00,10.20
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 8.00,9.25,11.35,3.10,4.00,6.45,7.35,10.20,11.10
PVR ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ 8.00,8.20,8.40,9.00,9.25,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 8.00,8.10,8.20,8.30,8.40,9.50,11.35,11.55,12.05,12.15,3.10,3.40,3.50,6.45,7.15,7.15,7.25,10.20,10.50,11.00
PVR బికాన్ - హైటెక్‌సిటీ 8.00,8.20,8.40,11.35,11.55,12.15,3.10,3.30,6.45,7.05,7.30,10.20,10.40,11.05

జిఎస్ఎమ్ - మలక్‌పేట 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
సెలెక్ట్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30,11.00 హిందీ: 9.00,6.55,10.40
ఆసోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 8.00,8.40,9.10,10.45,11.45,12.15,2.20,3.20,3.50,5.55,6.55,7.25,9.30,10.20,10.30,11.00
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 8.00,8.30,9.30,11.30,12.00,3.00,3.30,3.55,6.30,7.00,7.40,10.00,10.30,10.45,11.10
సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 8.00,8.30,9.30,9.45,11.30,12.00,12.45,1.00,1.00,3.00,3.30,6.30,7.00,7.30,10.00,10.30,10.55,11.00
మంత్రా మాల్ - అత్తాపూర్ 8.00,8.30,9.45,10.00,11.30,12.00,1.00,3.00,3.30,3.30,6.30,7.00,7.45,10.00,10.30
సుధా - శాలిబండ 8.30,9.00,9.30,12.00,12.30,1.00,3.30,4.00,4.30,7.00,7.30,7.35,10.30,11.00
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 8.00,8.30,9.20,9.45,10.30,11.30,12.00,1.15,3.00,3.30,3.35,5.10,6.30,7.00,7.45,10.00,10.30,10.45,11.10,11.15

శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్ 8.20,10.00,11.50,3.20,4.20,6.50,7.50,10.20,11.20
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 8.20,10.00,11.50,3.20,4.20,6.50,7.50,10.20,11.20
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.10,9.20,12.35,12.45,4.00,4.10,7.25,7.35,10.50,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 8.00,8.30,9.00,9.30,11.30,12.00,12.30,1.00,3.00,3.30,4.00,4.30,6.30,7.00,7.30,10.00,10.30,11.00,11.30
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.30,8.00,8.30,9.00,9.30,11.00,11.30,12.00,12.30,2.30,3.00,3.30,4.00,4.30,6.30,7.00,7.30,9.00,10.00,10.30,11.00,11.30,12.00
స్కైమాల్ - సనత్‌నగర్ 7.30,8.00,9.00,11.00,11.30,12.30,2.30,3.00,4.00,6.30,7.30,9.00,10.00,11.00
టివోలి - సికింద్రాబాద్ 8.00,8.30,11.30,12.00,3.00,3.30,6.40,7.10,10.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 9.15,11.00,12.35,2.30,...

MASS JATHARA



వరంగల్ | **నిజామాబాద్** | **ఆదిలాబాద్** | **మహబూబ్‌నగర్** | **ఖమ్మం** | **మెదక్** | **కరీంనగర్** | **నల్గొండ** | **రంగారెడ్డి** | **రాయచూర్**

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	స్వప్న - కాటేదాన్ 2.00,9.00
వెంకటరమణ - కాచిగూడ (150-100/-50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తారకరామ 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
... - (235/- 175/- 150/- 50/-) 2.45pm	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm
జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm
సెలెక్ట్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30
ఆసోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జిఎస్ఎమ్ - మలక్‌పేట | సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సెలెక్ట్ సత్య - కవాడిగూడ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఆసోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | మంజీరా మాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట | సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR బికాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | స్కైమాల్ - సనత్‌నగర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సుధా - శాలిబండ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట |

BGM STUDIO RELEASE

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి

కాసిపేట, అక్టోబరు 1: దసరా సెలవుల దృష్ట్యా దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని, ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని దేవాపూర్ ఎస్‌ఐ అంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర ప్రాంతాలు, ఊర్లకు వెళ్తున్నప్పుడు చుట్టుపక్కల వారికి చెప్పి వెళ్లాలని, అపరిచిత వ్యక్తులకు ఇండ్లను అద్దెకు ఇవ్వవద్దన్నారు. ఊరికి వెళ్లేటప్పుడు విలువైన బంగారు నగలు, డబ్బులు ఇంట్లో ఉంచవద్దని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.

135 ట్రాక్టర్ల ఇసుక డంపులు సీజ్

నస్పూర్, అక్టోబరు 1: మండల పరిధిలోని సీతారాంపల్లి, తాళ్లపల్లి గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను ఆర్‌ఐ చందర్, సాండ్ రీసెర్చ్ ఆఫీసర్ రాహుల్ ఆధ్వర్యంలో మంగళవారం గుర్తించారు. ఇసుక అక్రమంగా నిల్వ ఉంచినట్లు తెలుసుకొని 135 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసి ఎస్‌ఆర్‌ఓకు స్వాధీనం చేశారు.

ప్రాణహిత తీరంలో మహిళ మృతదేహం లభ్యం

కోటపల్లి, అక్టోబరు 1: మండలంలోని దేవులవాడ సమీపంలో ప్రాణహిత నది ఒడ్డున గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. నది తీరంలో మహిళ మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి కోటపల్లి ఎస్‌ఐ రాజేందర్ చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళ వయస్సు సుమారు 35 ఉంటుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుక



సమావేశమైన పూర్వ విద్యార్థులు

శ్రీరాంపూర్, అక్టోబరు 1: శ్రీరాంపూర్‌లోని భగత్‌సింగ్ విద్యామందిర్ పాఠశాలకు చెందిన 1998-99 పదోతరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించుకున్నారు. తమ బ్యాచ్ పదోతరగతి పూర్తి చేసుకుని 25 ఏళ్లు అయిన సందర్భంగా నస్పూర్ కాలనీలోని సింగరేణి గార్డెన్స్‌లో వేడుకలు ఏర్పాటు చేశారు. వారి బాల్య స్మృతులను గుర్తు చేసుకుని తమ జీవితాలను సరైన మార్గంలో నడిపించిన గురువులను సత్కరించారు. పాఠశాల వ్యవస్థాపకుడు, ప్రధానాచార్యులు అయిన వానమామలై సత్యనారాయణాచార్యులకు నివాళులర్పించారు. ఆయన ఎంతో మంది విద్యార్థులకు దిశానిర్దేశం చేశారని కొనియాడారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

మందమర్రిరూరల్, అక్టోబరు 1 : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.

నిషేధాజ్ఞలు కొనసాగింపు

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 1: రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డ్రోన్, డీజే సౌండ్స్ వినియోగించడాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి నెల రోజులు నిషేధిస్తున్నట్లు సీపీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని, నిబంధనలు అతిక్రమించిన వారిపై భారత న్యాయ సంహిత, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకొంటామని సీపీ హెచ్చరించారు.

వయోవృద్ధుల సంక్షేమం ప్రతీ ఒక్కరి బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 1: వయోవృద్ధుల సంక్షేమం, పోషణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వయోవృద్ధుల దినోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, అనుభవాలతో నిరంతరం కుటుంబ సంక్షేమాన్ని కాంక్షించే వృద్ధుల పోషణ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా సంక్షేమాధికారి స్వరూపరాణి, డీఆర్‌డీవో కిషన్, ఏసీపీ ప్రకాష్, డీఎంహెచ్‌వో అనిత, జిల్లా సమన్వయకర్త సౌజన్య, డీసీపీవో ఆనంద్, సీడీపీలు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

గర్మిళ్ల: మంచిర్యాలలోని రాముని చెరువు వద్ద వాకర్స్ అసోసియేషన్ నాయకులు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్‌కట్ చేసి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, తహసీల్దార్ కృష్ణకమల్‌సింగ్, ఎంఈవో మల్లేశం, ఉపాధ్యక్షుడు ఆకుల సత్తన్న, తాళిబ్‌ఖాన్, మనోహర్, రెడ్డన్న, అంజన్న, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

దండేపల్లి: సమాజానికి మార్గ నిర్దేశం చేసే వారు వృద్ధులేనని గుడిరేవు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న అన్నారు. పాఠశాలలో వృద్ధదేవోభవ కార్యక్రమాన్ని నిర్వహించి వృద్ధులను సన్మానించారు. ఉపాధ్యాయురాలు శ్యామల, అంగన్‌వాడి టీచర్ లక్ష్మి, ఏఎన్‌ఎం మనోహర పాల్గొన్నారు.

దాడి కేసులో ఒకరి అరెస్టు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 1 : జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్‌లో మంతెన జగన్‌మోహన్‌రావు ఇంటిపై దాడికి పాల్పడిన వారిలో బొక్కలగుట్ట శ్రీధర్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు. 18 మంది జగన్‌మోహన్‌రావు ఇంట్లో సూపర్‌వైజర్‌గా పనిచేసే ఆత్మకూరి సంజీవ్‌పై దాడి చేసి గాయపర్చారు. అందరిపై కేసు నమోదు చేయగా శ్రీధర్‌ను ఏసీసీ ప్రాంతంలో అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చామన్నారు. గడప రాకేష్ అనే నిందితుడు జిమ్‌ను నిర్వహిస్తూ అసాంఘిక చర్యలకు పాల్పడటంతో జిమ్‌ను సీజ్ చేశామన్నారు.

బీమా చెక్కు అందజేత

భీమారం, అక్టోబరు 1: మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో రూ.436తో పేరు నమోదు చేసుకున్న మాటేటి తిరుపతి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. అతని భార్య లావణ్యకు మంగళవారం రూ. 2 లక్షల చెక్కును బ్యాంకు నిర్వహణ అధికారి సుబ్బారెడ్డి, ఉప కార్యనిర్వహణ అధికారి విజయ్‌కుమార్ అందజేశారు. ఆరేపల్లి గ్రామానికి చెందిన దుర్గం తిరుపతమ్మ ప్రమాదవశాత్తు మృతిచెందగా నామిని అయిన ఆమె భర్త దుర్గం తిరుపతికి రూ.2 లక్షల చెక్కును అందజేశారు. అజయ్, రవికుమార్, తేజస్వి, ఖాతాదారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడా పోటీలు

హాజీపూర్, అక్టోబరు 1: గుడిపేటలోని 13వ బెటాలియన్‌లో శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. మూడో రోజు మంగళవారం 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు జెండాఊపి ప్రారంభించారు. అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 1: కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖల ఆధ్వర్యంలో యేటా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో చీరల పంపిణీలో ఎమ్మెల్యే కోడలు శైలేఖ్య, సోదరీమణులు రుక్మిణి, శ్రీసత్యలు పాల్గొని చీరలను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థినులతో హెచ్‌ఎం, పీడీ, విద్యార్థితో ఉపాధ్యాయులు

తాండూర్, అక్టోబరు 1: రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు అచ్చులాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు సీహెచ్ హర్షిత, కె. శ్రీవల్లి, ఈశ్వరిలు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఉమాదేవి, పీడీ సాంబమూర్తిలు తెలిపారు. ఇటీవల లక్షెట్టిపేటలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి కుస్తీ పోటీల్లో అండర్17 విభాగంలో హర్షిత, శ్రీవల్లి, అండర్ 14 విభాగంలో ఈశ్వరిలు ఎంపికయ్యారన్నారు. ఈనెల 3 నుంచి 5 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థినులను పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిలకమ్మ, గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కాసిపేట: రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్‌బాల్ పోటీలకు కాసిపేట జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బానోత్ విష్ణు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మామిడిపల్లి సాంబమూర్తి తెలిపారు. మందమర్రి మండలం బొక్కలగుట్టలోని హెవన్ ఆఫ్ హోప్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విష్ణు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు భుక్య రాజన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, ఉపాధ్యాయులు అభినందించారు.

జన్నారం: లక్షెట్టిపేటలో జరిగిన జోనల్ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఇందన్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు రాజేందర్ తెలిపారు. అండర్ 17లో ఐశ్వర్య, గంగాదేవి, అండర్ 14లో కాజల్, దివ్య, సహస్రలు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ తిరుపతి, ఉపాధ్యాయులు అభినందించారు.

డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ



ఏస్కూరి ప్రదీప్

నెన్నెల, అక్టోబరు 1: జెండావెంకటాపూర్ గ్రామానికి చెందిన ఏస్కూరి ప్రదీప్ డీఎస్సీ ఫలితాల్లో సత్తాచాటారు. మొదటి ప్రయత్నంలోనే స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో 100 మార్కులకు 72.70 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. ప్రాథమిక విద్యాభ్యాసం స్వగ్రామంలో, ఇంటర్ వరంగల్, డిగ్రీ, పీజీ హైదరాబాద్‌లో చదివారు. ప్రస్తుతం ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా పని చేస్తూ పట్టుదలతో చదివి ఉన్నత ర్యాంకు సాధించారు. ప్రదీప్ తండ్రి పోషన్న రైతు కాగా, తల్లి అమృత ఏఎన్‌ఎంగా పని చేస్తున్నారు. ప్రభుత్వ టీచర్ ఉద్యోగానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తంచేశారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, గ్రామస్థులు ప్రదీప్‌ను అభినందించారు.



ఆంజనేయులు

తాండూర్: డీఎస్సీ ఫలితాల్లో అచ్చులాపూర్ గ్రామానికి చెందిన ఏకారి సత్యనారాయణ-పద్మ కుమారుడు ఆంజనేయులు స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రం విభాగంలో 76.23 మార్కులతో జిల్లాలో ప్రథమ ర్యాంకు సాధించాడు. ఇటీవల విడుదలైన గ్రూపు1 ప్రిలిమినరీ పరీక్ష పాసయ్యాడు. ఆంజనేయులును గ్రామస్థులు అభినందించారు.



గౌరయ్య



భరత్‌కుమార్

భీమిని: వీగాం గ్రామానికి చెందిన సంగర్స్ భరత్ కుమార్ సోషల్ స్టడీస్‌లో స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లా టాపర్‌గా నిలిచారు. 75.10 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. గ్రామానికి చెందిన సంగర్స్ బాలకిషన్ రావు, అంజనీ దేవి కుమారుడు. మొదటి ప్రయత్నం లోనే ప్రథమ ర్యాంకు సంపాదించారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన బొడ్డు గౌరయ్య మూడవ ప్రయత్నంలో 71.87 మార్కులతో జిల్లాలో 5 వ ర్యాంకు సాధించారు. గ్రామానికి చెందిన మల్లయ్య, అమృతల కుమారుడు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

మెరిట్ జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయండి

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 1: అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా పని చేసేందుకు నర్సింగ్ ఆఫీసర్-4, ల్యాబ్ టెక్నీషియన్-1, రెడియాలజిస్టు-1, ఎంఎన్‌ఓ, ఎఫ్‌ఎన్‌ఓ-1 పోస్టుల భర్తీకి వెలువడిన మెరిట్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సులేమాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల నోటీస్ బోర్డుపై జాబితాను ప్రచురించామని, అభ్యర్థులు ఈ నెల 8వ తేదీలోగా ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలను తెలియజేయాలని ఆయన సూచించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ఆసిఫాబాద్, అక్టోబరు 1: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైద రాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పురపాలక శాఖ కార్యదర్శి దాన కిశోర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్‌చౌహాన్, విద్యుత్ నిర్వహణ కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల అధికారులతో మాట్లాడారు. తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, ఉడా ఏర్పాటు, అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన, డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటా యింపు, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు, చెరువుల మరమ్మతుల పనులు, వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అధికార యంత్రాంగం సమన్వయం తో అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి అర్హత గల లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవా లని చెప్పారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నియోజక వర్గానికి రెండు గ్రామాల చొప్పున తెలంగాణ డిజిటల్ ఫ్యామిలీ కార్డుల సర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని చెప్పారు. సర్వే చేసేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.. అనుమతి లేని లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఎల్‌ఆర్‌ఎస్ పథకం కింద 7,698 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రతి దరఖాస్తుపై రెవెన్యూపంచాయతీరాజ్, మున్సిపల్ ఇరిగే షన్, అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీంచేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహించనున్నామని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను అధికారుల సమన్వయంతో జిల్లాలో పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. సమా వేశంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, డీపీవో ఉమర్‌హుస్సేన్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ చాటాలి

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 1: విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటి రాష్ట్ర జాతీయ స్థాయిలో పోటిలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. పట్టణంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన జోనల్ గేమ్స్ అండ్ స్పోర్ట్ మీట్‌కు కోవ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుందన్నారు. దీంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారమ్, చెస్, టెన్నిస్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డీడీ రమదేవి, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, కుమరంభీం, మంచిర్యాల జిల్లాల క్రీడల అధికారులు మీనారెడ్డి, బండి జీవరత్నం, ఏసీఎంవో పుర్క ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఏటీడీవోలు చిరంజీవి, ఖమర్ హుస్సేన్, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి సాంబశివరావు, హెచ్‌ఎం జంగు, కోచ్‌లు విద్యాసాగర్, అరవింద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దసరా సెలవులు



ఆసిఫాబాద్ బస్టాండులో కిక్కిరిసిన ప్రయాణికులు

ఆసిఫాబాద్, అక్టోబరు 1: పాఠశాలలు, కళాశాలలకు దసరా సెలవులు రావడంతో గురుకులాలు, వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఇంటి బాట పట్టారు. బుధవారం నుంచి ఈ నెల 14 వరకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడంతో జిల్లా కేంద్రంలో వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తమ సొంత గ్రామాలకు బయలుదేరి వెళ్లారు. దీంతో మంగళవారం ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. మంచిర్యాల, కాగజ్‌నగర్, బెజ్జూరు, ఆదిలాబాద్, వాంకిడి రూట్లలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. ఆర్టీసీ ప్రయాణికుల రద్దీకి అనుకూలంగా బస్సులు సమయానికి నడపక పోవడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్టాండులోనే నిరీక్షించాల్సి వచ్చింది. ఉన్న బస్సుల్లో కూడా ప్రయాణికులు కిక్కిరిసి వెళ్లాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కొంత మంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి గ్రామాలకు చేరుకున్నారు.

బెజ్జూరు: విద్యా సంస్థలకు దసరా సెలవులు ఇవ్వడంతో బెజ్జూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు తమ ఇంటి బాట పట్టారు. విద్యార్థులు వారి వారి గ్రామాలకు వెళ్లేందుకు సరిపడా బస్సులు లేక పోవడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రైవేటు వాహనాల్లోనే గమ్యస్థానాలకు చేరుకున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆసిఫాబాద్, అక్టోబరు 1: మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఐకేపీ వీవోలు కోరారు. యార్డులో మంగళవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.18 వేల వేతనం, ఈఎస్‌ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో నాయకులు ఓమాజీ, ప్రమోద్, సుదర్శన్, ధర్మ రాజు, శంకర్, రమాదేవి, కళ్యాణి, పద్మ, కవిత, సరిత, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేత

ఆసిఫాబాద్, అక్టోబరు 1: ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించిన ప్రొబెషనరీ సబ్‌ఇన్‌స్పెక్టర్‌లు అనీల్, సర్తాజ్‌పాషా మంగళవారం ఎస్పీ డీవీ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

సింగరేణి క్రీడాకారులు ప్రతిభ చాటాలి

రెబ్బెన, అక్టోబరు 1: సింగరేణి క్రీడాకారులు ప్రతిభ చాటాలని గోలేటి డిస్పెనరీ మెడికల్ అధికారి డాక్టర్ ఎం మురళీమోహన్ అన్నారు. మంగళవారం ఫుట్‌పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ పర్సన్ అధికారి డి.ప్రశాంత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్, జనరల్ క్యాప్టెన్ చంద్రకుమార్ క్రీడాకారులు పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

● ఆసిఫాబాద్‌రూరల్: జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు పట్టణంలోని సెయింట్ మేరి పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బొమ్మెన సాయివర్ధన్ ను మంగళవారం పలువురు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ లిబిన్, కరస్పాండెంట్ సిస్టర్ అనిమాథ్యు తదితరులు పాల్గొన్నారు.

● దహెగాం: మండలంలోని చిన్నరాస్పెల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన రవళిక, శ్రావణి, రాజేశ్వరి రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు..

- డీఎస్సీ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన పందిర్ల హరీష్ 9వ ర్యాంకు, రాజేశ్వరి 4వ ర్యాంకు సాధించారు. కుంచవెల్లికి ఎందిన మానస 77, చెందిన రాజేష్ 109వ ర్యాంకు, ప్రియాంక 41వ ర్యాంకు సాధించారు.

● బెజ్జూరు: మంచినీటి సహాయకులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల మిషన్ భగీరథ ఎస్ఈ రవీందర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు మోటర్ల వినియోగంపై శిక్షణ ఇచ్చారు.

● చింతలమానేపల్లి: మండలంలోని కర్జవెల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై టీజీబీ మేనేజర్ కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్థుకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం తిరుపతి, మాజీ సర్పంచ్ నానయ్య, వీవో మధుకర్, సీఏస్పీ మస్తాన్, డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

● కౌటాల: మండల కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్‌లో నిర్వహించిన పోటీల్లో ఎంపికయ్యారని కరస్పాండెంట్ యాదగిరి,హెచ్‌ఎం సంతోష్ తెలిపారు.

● సిర్పూర్(టి): క్రాప్‌బుక్కింగ్ చేపట్టలేమని మండల కేంద్రంలో ఏఈవోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశాల్, రవికుమార్, నేహ తబస్సుం, శోభ తదితరులు పాల్గొన్నారు.

● కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ మండలం అందవెల్లిలో దుర్గామాత మండలి కోసం వసూలు చేసిన డబ్బులు అదే గ్రామానికి చెందిన శంకర్ సొంతానికి వాడుకున్నాడని, వెంటనే చెల్లించాలని నిరసన తెలిపారు. అనంతరం ఎస్సై రామన్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు.

● వాంకిడి: మండలంలోని సవ్వాతి, దొడ్డిగూడ, చౌపన్‌గూడ, పిప్పర్‌గొంది, వాంకిడి గ్రామ పంచాయతీల్లో డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.

బారెగూడలో పాక్షికంగా ఇల్లు దగ్ధం

బెజ్జూరు, అక్టోబరు 1: బెజ్జూరు మండలం బారెగూడలో తేలి బాపు అనే వ్యక్తి ఇల్లు పాక్షికంగా కాలిపోయింది. మంగళవారం పిచికారి చేసే స్ప్రేయర్ నుంచి పెట్రోల్ కారిపోయింది. పక్కనే ఉన్న పొయ్యిలోని నిప్పు పెట్రోల్ క్యాన్‌కు అంటుకోవడంతో మంటలు చెలరేగి ఇంటికి అటుకుని పాక్షికంగా కాలిపోయింది. ప్రమాదంలో తేలి శంకరమ్మ చేతులకు గాయాలు కావడంతో వెంటనే కాగజ్‌నగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. స్థానికులు మంటలు ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. కొంత మేరకు సామగ్రి కాలిపోయింది.

పల్లె వెలుగు బస్సులో మంటలు

పెంచికలపేట, అక్టోబరు 1: కాగజ్‌నగర్ నుంచి బెజ్జూరుకు వస్తున్న ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు (4499)లో మంగళవారం పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామ సమీపంలోని పల్లె ప్రకృతి వనం వద్ద ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయాందో ళనకు గురై పరుగులు తీశారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో ఊరిపి పీల్చు కున్నారు. అనంతరం మరో బస్సులో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిశీలన

కాగజ్‌నగర్, అక్టోబరు 1: కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ దీపక్ తివారి మంగళవారం పరిశీలించారు. రెండు రోజుల క్రితం పాఠశాల గోడ కూలడంతో తప్పిన ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, సిబ్బంది ఉన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ స్కీంపై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన ఎల్‌ఆర్‌ఎస్ పథకం సర్వేలు అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించాలని సూచించారు. నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

ఆసిఫాబాద్‌రూరల్/కాగజ్‌నగర్/పెంచికటపేట/బెజ్జూరు/సిర్పూర్(టి)/చింతలమానేపలి/ కౌటాల/ దహెగాం, అక్టోబరు 1: జిల్లా వ్యాప్తంగా మంగళ వారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తుగా బతు కమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయినులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. ఆసిఫాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల, మోడల్ స్కూళ్లలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు హరిప్రియ, రమాదేవి, వైష్ణవి, దుర్గ, శారద, సరిత, అమరావతి, స్వాతి, స్వేత, సానియా, ఉమా, అనూష, శ్రీలక్ష్మి, మౌనిక, రాజేశ్వరి, ప్రిన్సిపాల్ మహేశ్వర్, పాల్గొన్నారు. కాగజ్‌నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాఠశాలల కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు



కాగజ్‌నగర్ విశ్వశాంతి పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



కాగజ్‌నగర్ విద్యాధరి పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయినులు



సిర్పూర్(టి)లో బతుకమ్మలతో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు

గడువు ముగిసినా పూర్తికాని సీఎంఆర్ లక్ష్యం



- సీఎంఆర్ అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం
- జిల్లాలో కేవలం 42 శాతం మాత్రమే రికవరీ
- రైస్‌మిల్లర్లపై అధికారులు సీరియస్
- రెవెన్యూ రికవరీ చట్టం అమలుకు కసరత్తు

మంచిర్యాల,అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేసిన ధాన్యాన్ని మరాడించి బియ్యంగా మార్చి తిరిగి అప్పగించడంలో రైస్‌మిల్లర్లు తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారు. నిర్ణీత గడువు ముగిసినప్పటికీ లక్ష్యం మేరకు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) ఇవ్వని మిల్లులపై చర్యలకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఆయా సీజన్లలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కేటాయించిన మిల్లులు సకాలంలో బియ్యం అందించాలని ఆదేశిస్తున్నా పట్టించుకోకపోవడంతో కఠిన చర్యలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సెప్టెంబరు 30 లోపు బియ్యం అప్పగించాలని ప్రభుత్వం హెచ్చరించినా మిల్లర్ల నుంచి స్పందన రాలేదు. చాలా మంది మిల్లర్లు పలు కారణాలు చెబుతూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు.

ధాన్యం పక్కదారి

జిల్లా వ్యాప్తంగా రైస్‌మిల్లులకు అప్పగించిన ధాన్యం పక్కదారి పడుతుందనే ఆరోపణలున్నాయి. ధాన్యాన్ని బియ్యంగా మార్చి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. సీఎంఆర్ ఇచ్చే సమయంలో రేషన్ బియ్యాన్నే కొనుగోలు చేసి తిరిగి అప్పగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. తనిఖీ సమయంలో నిల్వలు చూపించాల్సి రావడంతో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ సీఎంఆర్‌గా చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌సీఐ అధికారులు పరిశీలన సమయంలోనూ లెక్కలు చూపించకుండా కొందరు మిల్లర్లు తప్పించుకుంటున్నారు. గతంలో కొన్ని మిల్లుల్లో రేషన్ బియ్యం పట్టుబడటమే దీనికి నిదర్శనం. అలాగే ఒక్కొక్కరికి రెండేసి చొప్పున మిల్లులు ఉండగా, గత కొన్నేళ్ల ప్రభుత్వం ఇచ్చే ధాన్యంతో కోట్లకు పడగలెత్తుతు న్నారు. వీటన్నింటి పైనా విచారణ జరపాలని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినా ఆచరణ సాధ్యం కాలేదు.

కేసులు నమోదవుతున్నా మారని తీరు

సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లపై జరిమానాలు, కేసులు విధిస్తున్నా వారి తీరు మారడం లేదు. ప్రతీ సీజన్‌లో ప్రభుత్వమే రైతుల నుంచి మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుపుతోంది. ధాన్యాన్ని జిల్లాలో ఉన్న మిల్లులకు కేటాయిస్తే మిల్లర్లు సీఎంఆర్ చేసి తిరిగి అందించాలి. బియ్యాన్ని ఎఫ్‌సీఐ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు అప్పగిస్తే రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. అయితే ధాన్యం తీసుకుంటున్న మిల్లర్లు బియ్యం ఇవ్వడం లేదు. ఈ క్రమంలో జైపూర్‌లోని ఓ మిల్లుపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

2021-22లో యాసంగి ధాన్యం సీఎంఆర్ ఇవ్వకుండా అలసత్వం వహించిన 19 మిల్లులకు రూ.51 కోట్లు జరిమానా విధించారు. మళ్లీ 2022-23లో ఖరీఫ్ సీజన్‌కు చెందిన సీఎంఆర్ సకాలంలో అప్పగించని 20 మిల్లుకు ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. 2023-34 రబీ, వానాకాలం సీజన్లకు సంబంధించి 42 శాతమే బియ్యం అప్పగించారు. బియ్యం ఇవ్వని మిల్లులకు జరిమానా, వడ్డీ కలిపి చెల్లించాలంటూ ప్రభుత్వం నుంచి ఆదే శాలు జారీ అయ్యాయి. అయినప్పటికీ చాలా మంది మిల్లర్లు చెల్లించడం లేదు. తాజాగా గత వానాకాలం, యాసంగి కూడా పెండింగ్‌లో ఉండడం గమనార్హం. అయితే రా రైస్ మిలర్లు తమకు నష్టం వస్తోందనే పేరుతో సీఎంఆర్ బకాయిలు ఇవ్వకపోగా, బాయిల్డ్ మిల్లర్లు మాత్రం దాదాపుగా సీఎంఆర్ అప్పగిస్తున్నారు.

సీజన్ల వారీగా మిల్లర్లకు కేటాయించిన ధాన్యం, తిరిగి ఇవ్వాల్సిన బియ్యం వివరాలు మెట్రిక్ టన్నుల్లో....

సంవత్సరం	సీజన్	ధాన్యం	ఇవ్వాల్సిన బియ్యం	పెండింగ్
2022-23	ఖరీఫ్	40470.78	7308.583	2217.552
2022-23	రబీ	92169	26449	6716
2023-24	ఖరీఫ్	139664	94057	39473
2023-24	రబీ	85266.520	57748	33600

ఎట్టి పరిస్థితుల్లోనూ రికవరీ చేస్తాం
సబావత్ మోతీలాల్, అదనపు కలెక్టర్

సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే మిల్లర్ల నుంచి రికవరీ చేస్తాం. ఇప్పటికే రెండు మిల్లులపై కేసులు నమోదు చేశాం. మరో ఐదు మిల్లులపైనా చర్యలు తీసుకొంటాం. బియ్యం రికవరీ కోసం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేసేందుకు వెనుకాడం. అవసరమైతే మిల్లర్ల కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకూ చర్యలు చేపడతాం.

కిటకిటలాడిన బస్టాండ్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 1: దసరా పండగను పురస్కరించుకుని ప్రభుత్వం బుధవారం నుంచి సెలవులు ప్రకటించడంతో మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులను తల్లిదండ్రులు వారి సొంత గ్రామాలకు తీసుకువెళ్లారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మంచిర్యాల బస్టాండ్‌కు తరలి రావడంతో రద్దీ నెలకొంది. ఏ బస్సు చూసినా కిక్కిరిసిపోయి కనిపించింది. బస్సులో సీట్లు దక్కించుకునేందుకు విద్యార్థులు పరుగులు తీశారు. పండగ రద్దీని దృష్టిలో ఉంచుకుని హైద్రాబాద్‌కు 10 బస్సులను, జిల్లాలోని చెన్నూరు, మంచిర్యాల, లక్షెట్టిపేట, బెల్లంపల్లి, సిర్పూర్‌లకు వెళ్లేందుకు పది రూట్లలో 12 బస్సులను అదనంగా నడి పించినట్లు డిపో మేనేజర్ జనార్దన్ తెలిపారు. బస్టాండ్‌లో డీఎం ఆధ్వర్యంలో సెక్యూరిటీ, కంట్రోలర్ సిబ్బంది ప్రజలను అదుపు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసినట్లు డీఎం పేర్కొన్నారు.

దండేపల్లి: సద్దుల బతుకమ్మ, దసరా పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలకు బుధవారం నుంచి 15 వరకు సెలవులు ప్రకటించారు. దీంతో విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య వారి తల్లిదండ్రుల సహాయంతో ఇంటి బాట పట్టారు. దండేపల్లిలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహంలో ఉండే విద్యార్థులు ఇంటిబాట పట్టారు.


మంచిర్యాల బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న విద్యార్థులు, ప్రజలు


అమ్మకానికి సిద్ధంగా ఉన్న దుర్గామాత విగ్రహాలు

ముస్తాబైన దుర్గామాత విగ్రహాలు

మందమర్రిటౌన్, అక్టోబరు 1: పట్టణంలోని వెంకటేశ్వరాలయంలో విజయదశమి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. కళాకారులతో దుర్గామాత విగ్రహాలను ప్రత్యేకించి తయారు చేయించారు. వివిధ రూపాల్లో ఉన్న దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అర్చకులు అనంతాచార్యులు తెలిపారు. పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం, సాయిబాబా, రామాలయంలో ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు.

పూల పండుగకు వేళాయే..

నేటి నుంచి బతుకమ్మ వేడుకలు
పలు పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు సంబరాలు


అల్ఫోర్స్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు


మంచిర్యాలలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో..

బెల్లంపల్లి, అక్టోబరు 1: మహిళల పండగ బతుకమ్మ ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. 9 రోజుల పాటు ఊరూరా వేడుకలు జరగనున్నాయి. ఆడపడుచుల ఆటలు, బతుకమ్మ పాటలతో పల్లె, పట్ట ణం అనే తేడా లేకుండా మార్మోగుతాయి. నేటి నుంచి ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. బతుకమ్మ పండగ మొదలు నుంచి ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు తల్లి గారింటికి, అత్తగారింటికి చేరుకుని అందరితో కలిసి బతుకమ్మ ఆడుతారు. రోజు వివిధ పూలు తంగేడు, బంతి, కమలం, తామర, చామంతి తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేరుస్తారు. అందరు ఒక చోటకు చేరుకుని పేద, ధనిక, కులం బేధాలు లేకుండా అందరు ఐకమ త్యంతో కలిసి ఆటాపాటలతో బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. బతుకమ్మను 9 రోజులపాటు పూజిస్తారు. చివరి రోజు సద్దుల బతుక మ్మగా పిలుస్తూ ఫలహారాలను తయారు చేసుకుని ఒకరికి ఒకరు ఇచ్చిపు చ్చుకుని వేడుకలను ముగుస్తారు. సద్దుల బతుకమ్మ రోజు నూతన వస్త్రాల ను ధరించి సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు, మరికొన్ని ప్రాంతాల్లో మరునాడు ఉదయం వరకు బతుకమ్మలను ఆడి సమీప చెరువుల్లో నిమజ్జనం చేస్తారు.

మంచిర్యాల అర్బన్: పట్టణంలోని పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌నగర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ నాగవర్మ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడకలను నిర్వహించారు. కాలేజీరోడ్డు, లక్ష్మీనగర్‌లో గల శ్రీచైతన్య పాఠశాల బ్రాంచీలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ పేర్చి ఆడి పాడారు. ప్రిన్సిపాల్స్ జోబిన్, ఆయూబ్, ఉపాధ్యాయులు, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు. సూర్యనగర్‌లోని నెక్ట్‌జెన్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కరస్పాండెంట్ బండారి మమత, ప్రిన్సిపాల్ మానస పాల్గొన్నారు. బెల్లంపల్లి చౌరస్తాలో గల మీమ్స్ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. బైపాస్ రోడ్‌లో గల అల్ఫోర్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ప్రిన్సిపాల్ రాజమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోడలు శైలేఖ్య పాల్గొని కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని అభ్యాస పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాన సుధతి మాట్లాడుతూ తెలంగాణలో పూలను పూజించే గొప్ప పండగ బతుకమ్మ అని తెలిపారు. బతుకమ్మల తయారీ, పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ గిరీష్‌కుమార్, చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జైపూర్: జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడుతూ పాటలు పాడారు. ఉత్తమ బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానోపాధ్యాయురాలు ఆలీస్‌మాధుర్య అందించారు.

కాసిపేట: ధర్మారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడుతూ పాటలు పాడారు.

తాండూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాల, అచ్చులాపూర్, రేచిని, బారేపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.

మందమర్రిరూరల్: ఆదర్శ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినుల బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ప్రిన్సిపాల్ సారా తస్లీమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం: కలమడుగు వివేకానంద పాఠశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ సతీష్‌గౌడ్, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: పూలను పూజించి ఆరాధించే పెద్ద పండగ బతుకమ్మ పండగ అని తవక్కళ్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. తవక్కళ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. మహిళలకు అత్యంత ఇష్టమైన పండగ బతుకమ్మ పండగ అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటాపాటలతో ఆనందోత్సవంతో జరుపుకున్నారు.

బెల్లంపల్లిరూరల్: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.

కోటపల్లి: మోడల్ స్కూల్, ఉషోదయ గ్రామర్ పాఠశాల, రాంపూర్‌లోని పబ్లిక్ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పూలతో బతుకమ్మలను పేర్చారు. మోడల్ స్కూల్‌లో బతుకమ్మ విశిష్టతపై ప్రిన్సిపాల్ రాజశేఖర్ విద్యార్థులకు వివరించారు.

భీమారం: మండల కేంద్రంలోని కస్తూర్బా, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, పలు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరా లను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు విక్రమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నూరు: పొక్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.

లక్షెట్టిపేటరూరల్: శ్రీవైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థినీలు, మహిళ అధ్యాపకులు పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

గర్మిళ్ల: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు,అధ్యాపకులు పూలతో బతుకమ్మలను తయారు చేసి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

నస్పూర్: రేడియంట్, రెయిన్‌బో పాఠశాలల్లో చిన్నారులు బతుకమ్మలతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్లు చెన్నూరి అమన్‌ప్రసాద్, చెన్నూరి మానస, ప్రిన్సిపాల్ రజనీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, సుధారావు, సుధారాణి హాజరయ్యారు.


మందమర్రిలోని తవక్కళ్ పాఠశాలలో..


తాండూర్ విద్యాభారతి పాఠశాలలో..

రహదారుల మరమ్మతుకు నిధులు విడుదల


మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

చెన్నూరు/మందమర్రిటౌన్, అక్టోబరు 1: చెన్నూరు నియోజకవర్గంలో రహదారుల మరమ్మతుకు నిధులు విడుదలయ్యాయి. నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను మంగళవారం సచివాలయంలో కోరారు. భారీ వర్షాలు, వరదల వల్ల రహదారులు ధ్వంసమయ్యాయని, నిధులు వెంటనే విడుదల చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. మంత్రి సీతక్క పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.21 కోట్లు మంజూరు చేయగా, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విన్నవించగా ఆయన ఆర్అండ్‌బీ నిధుల నుంచి రూ. 57 కోట్లు మంజూరు చేశారు. ఎమ్మెల్యే మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పరామర్శ


మంత్రి తండ్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

మందమర్రిటౌన్, అక్టోబరు 1: మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని మంగళవారం ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిలు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. రెండు రోజుల క్రితం ఆయ న తండ్రి మృతి చెందగా చిత్రపటానికి నివాళులర్పించారు.

టీపీసీసీ అధ్యక్షుడికి సన్మానం


మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న తిరుపతి

దండేపల్లి, అక్టోబరు 1: టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్ గాంధీభవన్‌లో రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ చైర్మన్ కోట్నాక తిరుపతి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మంగళవారం గాంధీ భవన్‌లో కార్పొరేషన్ చైర్మన్‌లతో సమావేశం నిర్వహించారు. కోట్నాక తిరుపతి సమావేశంలో పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు అందజేత

నస్పూర్, అక్టోబరు 1 : నస్పూర్ మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం పీపీఈ కిట్లు అందజేశారు. స్వచ్ఛతా హీ సేవా 4.0లో భాగంగా వారికి కిట్లు అందించి పారిశుధ్య నిర్వహణలో పాలుపంచుకోవాలని ఆదేశించారు.

రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు



రక్తదాన శిబిరంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్, డ్రగ్ స్టోర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్/అర్బన్, అక్టోబరు 1: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని కలెక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత, లయన్స్‌క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. శిబిరంలో 75 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు రెడ్‌క్రాస్ సభ్యులు తెలిపారు. ఎన్‌డీసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్, బెల్లంపల్లి ఉపవైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌నాయక్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మధుసూదన్‌రెడ్డి, వాలేటి శ్రీనివాస్‌రావు, గోనె శ్యాంసుందర్‌రావు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కె.భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి చందూరి మహేందర్, ఎడ్ల కిషన్, శంకర్‌వర్మ, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సెంట్రల్ డ్రగ్ స్టోర్ పనులను వేగవంతం చేయాలి

మంచిర్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాల సమీపంలో సెంట్రల్ డ్రగ్ స్టోర్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి వచ్చిన మందులను నిల్వ చేస్తామని తెలిపారు. ఇక్కడి నుంచి మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్ ప్రభుత్వాసుపత్రులకు, పీహెచ్‌సీలకు మందుల పంపిణీ జరుగుతుందన్నారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

కోర్టు భవనాన్ని త్వరగా అందుబాటులోకి తేవాలి

బెల్లంపల్లిరూరల్, అక్టోబరు 1: కన్నాల జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న కోర్టు భవనాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని జిల్లా న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం నిర్మాణ పనులను పరిశీలించారు. అన్ని వసతులతో కూడిన కోర్టు భవనాన్ని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బెల్లంపల్లి జూనియర్ కోర్టు జడ్జి ముకేష్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిప్ప మనోహర్, న్యాయవాదులు ఉన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

లక్షెట్టిపేటరూరల్, అక్టోబరు 1: రంగపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2011 నుంచి 2024 వరకు పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు లావణ్యను మంగళవారం అంబేద్కర్ వారసుల కాలనీ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం బదిలీపై వచ్చిన ఉపాధ్యాయురాలు కల్పనకు స్వాగతం పలికి సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు తిరుపతి, నారాయణ, మహేందర్, సతీష్, స్వామి, సిసింద్రీ, శివ, శ్రీకాంత్, అక్షయ్, ప్రదీప్, పాల్గొన్నారు.